క్లుప్తంగా

సీఎం వైఎస్ జగన్‌కు కె.కె.రాజు శుభాకాంక్షలు



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో నిర్వహించిన విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. - సీతమ్మధార

ముఖ్యమంత్రికి బర్త్‌డే విషెస్

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణుకుమార్‌రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

అధినేత చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: ఎండీయూ ఆపరేటర్స్ ఆధ్వర్యంలో బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షుడు కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మండల అధ్యక్షుడు అల్లు శంకరరావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి.బాబా, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, ఎం.సునీల్ కుమార్, ఎండీయూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్య స్వామి

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో గురువారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రాజాస్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల పువ్వులతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

మురళీనగర్: జోన్–2 డివిజన్ మర్రిపాలెం సెక్షన్ పరిధి కప్పరాడ, లక్ష్మీనగర్, ఇందిరానగర్ 11 కేవీ ఫీడర్లలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ జోన్–2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాంజీ ఎస్టేట్, బాపూజీనగర్, కప్పరాడ, అప్పర్ జయప్రకాష్ నగర్, జయప్రకాష్‌నగర్, సురేష్‌రామ్‌నగర్, జగ్జీవన్ నగర్, అంబేడ్కర్ నగర్, పెదకొత్తూరు, అరుంధతీనగర్, లక్ష్మీనివాసం అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

సీఎం స్ఫూర్తి.. సేవా దీప్తి

'నేను విన్నాను.. నేను ఉన్నాను' అంటూ నాడు ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భరోసా ఇచ్చిన ఈ నినాదం.. ప్రజల్లోకి బలంగా వెళ్లి ప్రభంజనంలా మారింది. అందరి ఆశీస్సులు, అంతులేని అభిమానం, అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రిగా ఆయన అధికారం చేపట్టాక ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నాలుగున్నరేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నారు. తన విప్లవాత్మక, చరిత్రాత్మక నిర్ణయాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిన సంక్షేమ సారధి సీఎం వైఎస్ జగన్ స్ఫూర్తిగా.. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా గురువారం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



రక్తదానం చేసిన సమన్వయకర్త కె.కె.రాజు

- ప్రజా సేవకుడు ముఖ్యమంత్రి జగన్
- జగనన్న జన్మదిన వేడుకల్లో 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం



పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కె.కె.రాజు, కోలా గురువులు, చొక్కాకుల లక్ష్మి తదితరులు

సీతమ్మధార: ప్రజా సేవే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. గురువారం వాడవాడలా జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ ఉత్తర కార్యాలయ ఆవరణలో కె.కె.రాజు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను వీకేసీపీఆర్ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మీవెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం కట్ చేసి పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులకు తినిపించారు. అనంతరం పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. పేద మహిళలకు చీరలు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మెగా రక్తదాన శిబిరం నిర్వహించి యువకులతోపాటు కె.కె.రాజు రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఆధునిక విద్యా విధానం అందిపుచ్చుకునేలా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తండ్రి మహానేత వైఎస్సార్‌ను మించిన తనయుడిగా పేరు సంపాదించుకున్న జగనన్న.. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. మరో 20 ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, రెయ్యి వెంకటరమణ, వి.ప్రసాద్, ఆళ్ల లీలావతి, ఉషశ్రీ, శశికళ, కంటిపాము కామేశ్వరి, చల్లా రజని, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ, గుజ్జు వెంకటరెడ్డి, సునీత, జి.వి.రమణి, రత్నాకర్, శ్రీనివాస్, రోటరీ బ్లడ్ సెంటర్ వైద్యులు డా.అశోక్, మురళీధర్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైల్వే న్యూకాలనీ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కట్లు అందజేశారు.



46వ వార్డులో మహిళలకు చీరలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



47వ వార్డులో అన్నదానం చేస్తున్న కె.కె.రాజు, కోలా గురువులు, లక్ష్మీవెంకటరావు, కామేశ్వరి

విద్యార్థులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె కేక్ కట్‌చేశారు. పార్టీ నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, సబ్బి నూకరాజు, వెంకటేష్, సకలాబక్తుల ప్రసాదరావు, సురేష్, బ్రహ్మజి, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం, మహిళలకు చీరలు

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు తాటిచెట్లపాలెం పరిధి శాంతినగర్ సచివాలయంలో డిప్యూటీ మేయర్, పార్టీ మండల ఇన్‌చార్జి కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎస్.అప్పారావు, బి.గోవింద్, ఎస్.కృష్ణ, కె.చిన్నా, ఎస్.ఈశ్వరరావు, కె.రామారావు, కె.లావణ్య, దుర్గాభవాని, బాలాజీ, వరలక్ష్మి, దేవి, విజయలక్ష్మి, అప్పలరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ అన్నదానం

జీవీఎంసీ 47వ వార్డు కంచరపాలెం అరుంధతి నగర్‌లో కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథులు నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, వీకేసీపీఆర్ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 2 వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు కంటిపాము గురువోజీ తెలిపారు. అప్పారావు, విజయ్, సుకుమార్, సురేష్, కనకరాజు జయకుమార్, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 48వ వార్డు బర్మాక్యాంప్ శ్రీనివాస్ నగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు డానియల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి వృద్ధులకు, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. నీలాపు అయ్యప్పరెడ్డి, నాగమణి, వరలక్ష్మి, వరుణ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగ పిల్లలకు భోజనాలు

మర్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడా కాలనీలోని కేర్ అండ్ లవ్ ఫౌండేషన్‌లో మానసిక దివ్యాంగ పిల్లలకు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ భోజనాలు ఏర్పాటు చేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయించారు. పైడి ప్రతాప్, మెట్ట దమయంతి, శ్యామ్, లక్ష్మణ్, గణేష్, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

- 53వ వార్డు కార్యాలయంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ గుజ్జు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. పార్టీ నాయకులు రామలక్ష్మి, హనుమంతు, అన్సర్ వలీ, అహ్మద్ బాషా, రామారావు, రామశాస్త్రి, భాను, సత్యారావు, దేముడు, సంపత్, భాను, జయలక్ష్మి, భార్గవ్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో..

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో బీటీఆర్ కాలనీ రెల్లి వీధిలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానికుల సమక్షంలో ఆయన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు బొమ్మాళి రవి, బోనుల జయ, యూత్ ప్రెసిడెంట్ ఉప్పాడ సన్నీ, ఉప్పిలి అప్పన్న, జగన్, విజయ్, రాజు, పూర్ణిమ, జగ్గమ్మ, పద్మారావు, రవీంద్ర పాల్గొన్నారు.

49వ వార్డులో..

మురళీనగర్: జీవీఎంసీ 49వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు.



42వ వార్డులో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందిస్తున్న కార్పొరేటర్ ఆళ్ల లీలావతి



51వ వార్డులో దివ్యాంగ చిన్నారులతో కలిసి భోజనం చేస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ



48వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నీలాపు రమణారెడ్డి, కర్రి రామారెడ్డి

అత్యుత్తమంగా ప్రభుత్వ పాఠశాలలు



మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్స్ అందజేస్తున్న కె.కె.రాజు, గోవింద్

- డిజిటల్ విద్యకు సర్కారు ప్రోత్సాహం
- నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు
- 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ

సీతంపేట: మన బడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్ల కంటే అత్యుత్తమంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీర్చిదిద్దారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కొనియాడారు. డిజిటల్ విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బైజూస్ కంటెంట్ ట్యాబ్స్‌ను గురువారం 25వ వార్డు మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో 99 మంది 8వ తరగతి విద్యార్థులకు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పేద పిల్లల చదువు బాధ్యత పూర్తిగా తీసుకుందని పేర్కొన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిష్ మీడియం బోధన, డిజిటల్ తరగతులు, డిజిటల్ లైబ్రరీలు, సీబీఎస్ఈ సిలబస్, ఇంగ్లిష్ లైబ్రరీ, టోఫెల్ శిక్షణ ఇలా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. కడుపులో పడ్డ బిడ్డ నుంచి వృద్ధాప్యంలో ఉన్న అవ్వాతాతల వరకు అన్ని వర్గాలకు నవరత్నాలు ద్వారా మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి.బాబా, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, హైస్కూల్ హెచ్ఎం శాంతికుమారి, స్థానిక నాయకులు సునీల్, గాలి ప్రసాద్, పరదేశిరెడ్డి, నంబు పద్మ, సన్నీ, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేరువగా డిజిటల్ విద్య

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు అన్నారు. డిజిటల్ విద్యను ప్రోత్సహించేలా ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను ముస్లిం తాటిచెట్లపాలెంలోని జీవీఎంసీ ఉర్దూ పాఠశాలలో 40 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లల్లో సైతం లేని మౌలిక సదుపాయాలు, సాంకేతిక విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న ప్రవేశపెట్టారన్నారు. 8వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి రూ.33 వేల విలువ చేసే ట్యాబ్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్‌తో విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంతికుమారి, వార్డు నాయకులు హబీబ్, హీరా, సోఫియా, గోపి, సీతారాములు, బషీర్, ముస్తఫా, నారాయణ, తిరుపతి, ఎం.గోపి పాల్గొన్నారు.



ఉర్దూ స్కూల్‌లో ట్యాబ్స్ అందుకున్న విద్యార్థులతో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు



కె.కాలనీ హైస్కూల్‌లో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శంకరరావు

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోండి

మురళీనగర్: ఏఎస్సార్ నగర్‌లోని కె.కాలనీ జీవీఎంసీ హైస్కూల్‌లో 95 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతాశయంతో ప్రవేశపెట్టిన డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నదీ లేనిదీ ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సోమేశ్వరరావు, హెచ్ఎం సాయిలక్ష్మి, డైరెక్టర్లు ఎస్.రవికుమార్, ఐ.రవికుమార్ పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు తప్పనిసరి

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లో గురువారం జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ శాఖ అధికారి ఎస్.కె.యాసిన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మరుగుదొడ్లను, రైతుల ఐడీ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఐడీ కార్డులు తీసుకురావాలని, లేనిపక్షంలో లోనికి ప్రవేశం లేదన్నారు. రైతుబజార్‌కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని, స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఉదయం 10 గంటల లోపు బల్క్‌గా కూరగాయలు విక్రయిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ధరల పట్టికలో కంటే ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. రైతుబజార్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. యాసిన్ వెంట ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు, సహాయకుడు సతీష్ పాల్గొన్నారు.



సీతమ్మధార రైతుబజార్‌లో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న మార్కెటింగ్ అధికారి యాసిన్

2.5 కేజీల గంజాయి పట్టివేత

ఇద్దరికి రిమాండ్

మర్రిపాలెం: గంజాయి నిల్వ చేసి బయట విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను కంచరపాలెం ఐదో పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాలిలా.. కైలాసపురం సింగాలమ్మపురం వద్ద ఓ ఇంట్లో బండారి రాహుల్ స్వరూప్ సాగర్, తోలాన హిమదేవ్ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి బయటకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని సీఐ ఎస్.సాయి సమాచారం అందింది. వెంటనే సిబ్బందితో కలిసి గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వారు నిల్వ చేసిన ఇంటి వద్దకు వెళ్లి తలుపులు కొట్టగా ఇద్దరూ తప్పించుకోవడానికి ప్రయత్నించారు. దీంతో వారిని పట్టుకుని 2.5 కేజీల గంజాయి, రెండు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందుతులను రిమాండ్‌కు తరలించారు. సదరు వ్యక్తులకు గతంలో గంజాయి సేవించే అలవాటు ఉండేది. అది కాస్త డబ్బులు సంపాదించాలనే ఆశగా మారి ఇలా నిల్వ చేసి విక్రయిస్తున్నారు.

24న సర్వసభ్య సమావేశం

మర్రిపాలెం: వైజాగ్ సిటీ కళింగ కమ్యూనిటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్టు ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద ఉన్న కుమారి కల్యాణ మండపంలో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నిక జరుగుతుందని, సభ్యులందరూ తప్పక హాజరు కావాలని సభ్యులు కోరారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోండి



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు



కంటి సమస్యలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సమత

మహారాణిపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు కోరారు. జ్ఞానాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆయన ఆరోగ్యశ్రీ నూతన హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డులను ప్రతి ఆస్పత్రి తప్పనిసరిగా స్వీకరించి రోగులకు వైద్య సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల కంటి సమస్యలపై అవగాహన

డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం తక్కువ బరువు, నెలలు నిండకుండా పుట్టిన చిన్నారుల్లో ఏర్పడే కంటి సమస్యలపై వైద్యులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఐసీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.సమత మాట్లాడుతూ ఆర్‌వోపీ అంటే ఏంటి, ఎటువంటి పిల్లలకు ఈ సమస్య వస్తుంది, ఎప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షిత, కేజీహెచ్ పిల్లల విభాగాధిపతి డాక్టర్ ఎంఎస్ రాజు, పిల్లల వైద్యుడు డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లకు క్రిస్మస్ కళ





క్రిస్మస్ సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

కంచరపాలెం: క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మార్కెట్లు కళకళలాడుతున్నాయి. జ్ఞానాపురం, కంచరపాలెం, ఊర్వశి కూడలి, తాటిచెట్లపాలెం, మర్రిపాలెం, ఎన్ఏడీ కూడలి తదితర ప్రాంతాల్లో క్రిస్మస్ సామగ్రి విక్రయాలు జోరందుకున్నాయి. పలు రకాల రంగులు, ఆకారాల్లో నక్షత్రాలు (స్టార్స్), క్రిస్మస్ ట్రీస్, గంటలు, బెలూన్లు, శాంతాక్లాజ్ దుస్తులు, పశువులపాకల సెట్లు, విద్యుత్ దీపాలు ఇలా అనేక రకాల వస్తువులు విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఉత్సాహం చూపుతున్నారు.

క్యాట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ



రావూరి తరుణ్

సీతమ్మధార: గత నెల 26న జరిగిన ఐఐఎం ప్రవేశ పరీక్ష(క్యాట్–2023)లో థింక్ ప్లస్ విద్యార్థి రావూరి తరుణ్‌కు 99.31 పర్సంటేజ్‌తో ఉత్తమ మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా గురువారం తరుణ్‌ను సంస్థ డైరెక్టర్ రామకృష్ణ అభినందించారు.

జోరుగా అభివృద్ధి పనులు



24వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డులో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయి. ఆక్సిజన్ టవర్స్ ఎదురుగా జీవీఎంసీ నిధులు రూ.18 లక్షలతో డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారుల ఆదేశాల మేరకు కాలువలు, డ్రైనేజీలు, పిల్ల కాలువల పనులను వేగవంతంగా చేస్తున్నారు. ఇవి పూర్తయితే ఈ ప్రాంతంలోని కాలువలు, డ్రైనేజీల్లో మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండదు. దోమల బెడద తప్పుతుంది.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్న త్రిపుర సుందరరావు కుటుంబ సభ్యులు

మురళీనగర్: పర్వతారోహకుడు కె.త్రిపుర సుందరరావు సంస్మరణ సందర్భంగా గురువారం ఆయన కుటుంబ సభ్యులు పట్టాభిరెడ్డితోటలోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో త్రిపుర సుందరరావు కుటుంబ సభ్యులు శకుంతల, ఎం.దుర్గాప్రసాద్, కె.మాధవి, ఏజ్ కేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.